






# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఫిబ్రవరి 23 2025 సంపుటి :0 సంచిక : 132 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4


## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం




### ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది.
### ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది.

నాగర్‌కర్నూల్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు.

శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.

**స్పందించిన సీఎం రేవంత్..**

టన్నెల్‌లో పైకప్పు కూలి కార్మికులు గాయడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, అధికారులు ఉన్నారు.

ఈ ప్రమాదంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోపల చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావాలని.. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు.

**టన్నెల్‌లో చిక్కుకున్న వారి వివరాలు..**

గుర్‌జీత్ సింగ్(పంజాబ్)
సన్నీత్‌సింగ్ (జమ్ముకశ్మీర్)
శ్రీనివాసులు (యూపీ)
మనోజ్ రూబెన (యూపీ)
సందీప్ (జార్ఖండ్ )
సంతోష్ (జార్ఖండ్ )
జట్కా హీరాన్ జార్ఖండ్

## టన్నెల్‌లో చిక్కుకున్న 8మందిని
### కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం: మంత్రి ఉత్తమ్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాద స్థలిని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. 2



## ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ మాటలు హాస్యాస్పదం



2

- ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు
- ఈ ప్రమాద ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు.

## పకడ్బందీగా కులగణన సర్వే
## చేసిన రాష్ట్రం మరొకటి ఉండదు

- 3 రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించారు.
- 15 ప్రభుత్వ శాఖల అధికారులను నియమించారు.
- 8 పేజీల ఫారమ్ ద్వారా ఇంటి యజమానుల నుండి వివరాలు సేకరించారు.
- 36,000 డేటా ఆపరేటర్లను అదనంగా నియమించారు.
- 1.12 కోటి కుటుంబాలు ఈ సర్వేలో పాల్గొన్నాయి.




హైదరాబాద్: బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పేజి 2లో

## ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం.. రేవంత్ చేతగాని తనానికి నిదర్శనం : హరీశ్‌రావు



2

కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్ధతకు,

## గోదావరి, కృష్ణా జలాలను ఏపీకి ఇచ్చి..
### గురుదక్షిణ చెల్లించుకుంటున్నావా రేవంత్: ఎమ్మెల్సీ కవిత



2

నిజామాబాద్: బనకచర్ల నుంచి మన నీటిని ఏపీ ఎత్తుకుపోతుంటే మూర?పు ముఖ్యమంత్రి చూస్తూ నిలబడ్డారంటూ రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. తెలంగాణ హితం కోరితే చంద్రబాబు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కేంద్రానికి ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ రైతుల కంటే చంద్రబాబుపై ఎక్కువ ప్రేమ ఉందా అంటూ ధ్వజమెత్తారు. రైతుల ఉసురు తీసి గోదావరి, కృష్ణా జలాలను ఇచ్చి చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించుకుంటున్నారా అని నిలదీశారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా పట్టణంలోని పసుపు మార్కెట్ యార్డును కవిత సందర్శించారు. పసుపు రైతుల సమస్యలు, పసుపు ధరలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రజాభవన్‌లో ఏపీ, తెలంగాణ సీఎంల సమావేశం తర్వాత బనకచర్ల ప్రాజెక్టు చేపడుతామని చంద్రబాబు ప్రకటించారు. చంద్రబాబుకు రేవంత్ రెడ్డి బ్రీఫ్ చేసిన తర్వాత ఆయన ప్రకటన చేశారు. గోదావరి నది నుంచి 200 టీఎంసీలను తరలించడానికి ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. పేజి 2లో

## నడిరోడ్డుపై దారుణం..
### అందరూ చూస్తుండగానే తండ్రిని చంపిన తనయుడు

మేడ్చల్ జిల్లా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టపగలు నడిరోడ్డుపై దారుణం చోటు చేసుకుంది.

హైదరాబాద్: మేడ్చల్ జిల్లా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టపగలు నడిరోడ్డుపై దారుణం చోటు చేసుకుంది. కన్న కొడుకే తండ్రిని కత్తితో పొడిచి దారుణంగా హతమార్చాడు. పోలీసుల కథనం ప్రకారం..సికింద్రాబాద్ లాలాపేటకు చెందిన ఆరెల్లి మొగిలి(45) ని అతని కుమారుడు సాయి కుమార్ (25) ఇద్దరూ ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో పనిచేస్తున్నారు. మొగిలి నిత్యం మద్యం తాగి ఇంట్లో గొడవ చేస్తుండటంతో సాయికుమార్ విసిగిపోయాడు.

శనివారం మధ్యాహ్నం లాలాపేట నుంచి మొగిలి బస్సులో బయలుదేరగా.. అతని కుమారుడు ద్విచక్రవాహనంపై అనుసరించాడు. ఈసీఐఎల్ బస్ టెర్మినల్ వద్ద బస్సు దిగిన తండ్రిని.. తన వెంట తెచ్చుకున్న చాకుతో విచక్షణారహితగా 10..15 సార్లు పొడిచాడు. తీవ్రంగా గాయపడిన మొగిలిని స్థానికులు సమీపంలో ఉన్న శ్రీకర ఆసుపత్రికి తరలించగా చికత్స పొందుతూ మృతి చెందాడు. కత్తితో దాడి చేస్తున్న దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాల కారణంగానే తండ్రిపై సాయికుమార్ దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు.



# సంపాదకీయం

## రిజర్వేషన్లే సామాజిక న్యాయ మార్గమా?

ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలన్నది ఒక తప్పుడు ఆలోచనబీ ముస్లింల శ్రేయస్సుకు సానుకూల చర్య (అఫర్మేటివ్ యాక్షన్) తక్షణమే తప్పనిసరిగా చేపట్టవలసి ఉన్నది... ఈ రెండు అంశాలనూ నేను అంగీకరిస్తున్నాను. ఇవి సమంజసమైనవని మీరూ భావిస్తే– ఆ రెండు అంశాలనూ నేను అంగీకరిస్తున్నాను– స్వీయ వైరుధ్యం కానప్పటికీ అసంగతంగా ఆలోచిస్తున్నవారుగా కనిపించవచ్చు. అయితే అది మీ తప్పు కాదు. వర్తమాన భారతదేశంలో సామాజిక న్యాయం గురించిన సంకుచితమైన భావనలే ఆ తప్పుడు ధోరణికి ఆస్కారమిస్తున్నాయి. తత్ఫలితంగా సానుకూల చర్య అనేది రిజర్వేషన్లకు– అందునా ప్రభుత్వ విద్యా, ఉద్యోగ రంగాలలో– సమానపదమై పోయింది. సామాజిక న్యాయం కోసం జరుగుతున్న పోరాటాలు అన్నీ కోటా లేదా ఉప కోటాకు వ్యతిరేకంగా పరిణమిస్తున్నాయి. ప్రతికూలతలు లేదా వివక్ష లేదా తీరని అవసరాలతో సతమతమవుతున్న సామాజిక సమూహాలన్నీ రిజర్వేషన్లను గట్టిగా కోరుతున్నాయి. మాజీ సైనికులు, లైంగిక మైనారిటీలు, నిర్వాసితులు మొదలైన బాధిత వర్గాలు రిజర్వేషన్లను డిమాండ్ చేస్తున్నాయి. రోగికి శస్త్రచికిత్స చేసేందుకు ఒక పెద్ద కత్తితో ఆపరేషన్ టేబుల్ వద్ద నిలబడిన సర్జన్‌లా భారత రాజ్య వ్యవస్థ ఉంది.

మరి ముస్లిం మతస్థులు అందరికీ విద్యా ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ సదుపాయం కల్పించాలన్న డిమాండ్ ఒకటి ఉండడంలో ఆశ్చర్యమేముంది? ముస్లింలను ఒక 'సామాజిక మత సమూహం'గా సచార్ కమిటీ నివేదిక (ఎస్‌సిఆర్) గుర్తించినప్పటి నుంచీ ఈ డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేయనప్పటికీ వారు విద్యా రంగంలో బాగా వెనుకబడి ఉన్నారని, పైగా అపరిమితమైన ఆర్థిక ప్రతికూలతలనెదుర్కొంటున్నారని ఎస్‌సిఆర్ గుర్తించింది. ముస్లిం సమాజపు ఈ కఠోర వాస్తవాలను సమగ్రంగా గుర్తించిన మొట్ట మొదటి అధికారిక నివేదిక అది. ఇటీవల విడుదలైన ఒక నివేదిక సంప్రదాయ ఆలోచనా రీతులను దాటి భిన్నమైన కొత్త ఆలోచనలకు మనలను పురిగొల్పింది. Rethinking Affirmative Action For Muslims in Contemporary India అన్న ఆ నివేదికను హిలాల్ అహ్మద్, మొహద్ సన్జీర్ ఆలం, నజిమా పర్వీన్‌లు రూపొందించారు. ముస్లింలకు రిజర్వేషన్ల విషయమై చర్చను ఈ నివేదిక మూడు విధాలుగా ముందుకు తీసుకు వెళ్లింది. తొలుత ముస్లింల శ్రేయస్సుకు సానుకూల చర్య తీసుకోవల్సిన అవసరం ఎందుకు ఉన్నదో విపులంగా, సహేతుకంగా వాదించిందిబీ (2) ముస్లిం మతస్థులు అందరికీ రిజర్వేషన్ల సదుపాయం కల్పించడం మంచి ఆలోచన కాదని అంగీకరించిందిబీ (3) వివిధ ముస్లిం సామాజిక సమూహాలు ఎదుర్కొంటున్న వివిధ ప్రతికూలతలను తొలగించేందుకు పలు విధానాలను సూచించింది. ముస్లింల వెనుకబాటుతనం సమస్య పరిష్కారానికి ఒక సరైన ఆలోచనా చట్రాన్ని ఈ నివేదిక సమకూర్చిందనడంలో సందేహం లేదు. అది ప్రస్తావించిన అంశాలపై మరింత పరిశోధన అవశ్యం జరగవలసి ఉన్నది. భారతీయ సమాజం గురించి ప్రాథమిక అవగాహన ఉన్న వారందరికీ ఆ నివేదిక ప్రస్తావించిన మొదటి అంశం స్పష్టమే. ప్రస్తుత దేశ పాలకుల నుంచి ముప్పు ఎదుర్కొంటున్న మైనారిటీ మత వర్గం వారు మాత్రమే కాకుండా విద్య, ఆర్థిక రంగాలలో తీవ్ర ప్రతికూలతలతో సతమతమవుతున్న సామాజిక సమూహం కూడా ముస్లింలే. సచార్ కమిటీ నివేదిక నమోదు చేసిన వాస్తవాలను ఈ నివేదిక తాజాపరిచింది. సరికొత్త అధికారిక సమాచారం ఆధారంగా విద్యారంగంలో ముస్లింల పరిస్థితి దళితుల, గిరిజనుల స్థాయితో పోల్చదగినదిగా ఉన్నదని, ఆదాయం, సంపద విషయంలో ఇతర వెనుకబడిన వర్గాల (ఓబీసీ)తో తుల్యంగా ఉందని ఈ కొత్త నివేదిక వెల్లడించింది. విద్యారంగంలో యువ ముస్లింలు ఎదుర్కొంటున్న ప్రతికూలతలు వారి ఆర్థిక స్థితిగతుల లేదా తల్లిదండ్రుల విద్యాస్థాయితో సంబంధం లేనివి. కుటుంబ ఆదాయం, తల్లిదండ్రుల విద్యాస్థాయికి సంబంధించి సమస్థాయిలో ఉన్న ముస్లింలతో పోల్చినప్పుడు 'అగ్రకుల' హిందువులు రెట్టింపు సంఖ్యలో ఉన్నత విద్యను పొందతున్నారని, ప్రైవేట్ విద్యా సంస్థలలో విద్యాభ్యాసం చేస్తున్నారని, ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సులలో చేరుతున్నారని ఈ కొత్త నివేదిక వెల్లడించింది. కుటుంబ ఆదాయం, తల్లిదండ్రుల విద్యార్హతలు సమంగా ఉన్నప్పటికీ అగ్రకుల హిందువులు, ముస్లింలకు లభిస్తున్న అవకాశాలలో అసమానతలు చాలా ఎక్కువగా ఉంటున్నాయి. దక్షిణాది, పశ్చిమ భారత రాష్ట్రాలలో పరిస్థితులు ఇటీవల మెరుగు పడినప్పటికీ ముస్లింల అభ్యున్నతికి సానుకూల చర్యలు తక్షణమే చేపట్టవలసి ఉందనేది స్పష్టం. ఇటువంటి ప్రతికూలతలు నెదుర్కొంటున్న ముస్లింలకు సామాజిక న్యాయం సమకూర్చేందుకు రిజర్వేషన్ల సదుపాయం కల్పించడమే సరైన సానుకూల చర్య కాదు, కాబోదు. ఇందుకు మూడు కారణాలు ఉన్నాయి. మొదటిది– ఈ విషయంలో రాజ్యాంగ పరమైన సమస్య ఒకటి ఉన్నది. ఒక మతానికి చెందిన వారని 'సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడినవారు'గా గుర్తించేందుకు రాజ్యాంగం అనుమతించదు. అటువంటి అనుమతికి ఆస్కారం లేదని న్యాయవ్యవస్థ స్పష్టం చేసింది. రెండోది సామాజిక పరమైనది. ముస్లిం మతస్థులు అందరూ ఒక సజాతీయ సమూహానికి చెందినవారు కాదు. హిందూ కులాలలో మాదిరిగానే ముస్లింలలో కూడా సామాజిక హోదా, విద్యాస్థాయి, ఆర్థిక అంతస్తుల విషయంలో చాలా అంతరాలు ఉన్నాయి. మూడోది రాజకీయ పరమైనది ఇప్పుడుగానీ, సమీప భవిష్యత్తులో గానీ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం జరిగితే అందుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జనసమీకరణకు రాజకీయ శక్తులు తప్పక ప్రయత్నిస్తాయి. నేటి భారతదేశంలో ముస్లింల శ్రేయస్సుకు ఇటువంటి పరిస్థితి దాపురించకుండా ఉండడం చాలా అవసరం.

# గోదావరి, కృష్ణా జలాలను ఏపీకి ఇచ్చి..

## గురుదక్షిణ చెల్లించుకుంటున్నావా రేవంత్: ఎమ్మెల్సీ కవిత

మొదటిపేజీ తరువాయి

మన దగ్గరి నుంచి 200 టీఎంసీల నీటిని ఏపీ ఎత్తుకపోతుంటే మూర?పు ముఖ్యమంత్రి చూస్తూ నిలబడ్డారు. బ్యాగుతో దొరికిన రేవంత్ రెడ్డి జుట్టు చంద్రబాబు చేతిలో ఉంది. అందుకే చంద్రబాబు ఎలా చెబితే సీఎం రేవంత్ రెడ్డి అలా నడుచుకుంటున్నారు.

నిజంగా తెలంగాణహితం కోరితే చంద్రబాబు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కేంద్రానికి ఎందుకు లేఖ రాయడం లేదు. ప్రభుత్వం కోర్టుల్లో ఎందుకు కేసులు వేయడం లేదు. గతంలో ఏపీ ప్రాజెక్టులు చేపడితే, కాలువలు విస్తరిస్తే కేసీఆర్ వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖలు రాశారు. తెలంగాణ రైతుల కంటే రేవంత్ రెడ్డికి ఎక్కువ ప్రేమ చంద్రబాబుపై ఉందా. రైతుల ఉసురు తీసి గోదావరి, కృష్ణా జలాలు ఇచ్చి చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించుకుంటున్నారా. తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలి. అవసరమైతే కోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్టును ఆపాలి. నోరుందికదా అని సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు ఒర్రుతున్నారు.

కేంద్రం పేరుకే గెజిట్ జారీ చేసి పసుపు బోర్డు ఏర్పాటు చేసింది. పసుపు బోర్డుకు చట్టబద్ధత లేదు. దాంతో పసుపు ధరలు పడిపోయే పరిస్థితి ఏర్పడింది. బోర్డుకు చట్టబద్ధత ఉంటే బయటి దేశాల నుంచి వచ్చే నాసిరకం పసుపు దిగుమతులు తగ్గుతాయి. దానివల్ల స్థానికంగా పసుపుకు మంచి రేటు వస్తుంది. వ్యాపారులంతా సిండికేట్‌గా మారి పసుపు ధర తగ్గిస్తున్నారు. నాలుగైదు రోజులు వేచిచూసినా పసుపు కొనడం లేదు. ఒక రకంగా రైతును బ్లాక్ మెయిల్ చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నది. ఎంత మంచి నాణ్యతగల పసుపుకు అయినా మంచి ధర ఇవ్వడం లేదు. పసుపునకు రూ.12 వేల కనీస ధర కల్పిస్తామని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. అంతకు తక్కువ ధర ఉంటే మిగితా డబ్బును బోనస్ రూపంలో ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. తక్షణమే పసుపుకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. పసుపు బోర్డుకు చట్టబద్ధత, కనీస మద్దతు ధర కోసం కేంద్రంపై పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. దీన స్థితిలో ఉన్న పసుపు రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి. వ్యాపారులు రైతులను మోసం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రపోతున్నది. మార్చి 1లోపు బోనస్ ప్రకటించకపోతే జిల్లా కలెక్టరేట్‌ను దిగ్బంధిస్తాం' అని హెచ్చరించారు.

సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా సీఎం రేవంత్ రెడ్డి తీరు మారలేదని విమర్శించారు. తనపై మాట్లాడవద్దని చివాట్లు పెట్టినా రేవంత్ రెడ్డి కామెంట్ చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీంకోర్టు తిట్టిన మొట్టమొదట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావడం తెలంగాణ ఖర్మ అన్నారు. అయినా విజ్ఞత లేకుండా ఆయన మాట్లాడుతున్నారని, ప్రజలు అన్నీ చూస్తున్నారని వెల్లడించారు. ఆయనలా మాట్లాడి తన స్థాయిని తగ్గించదలుచుకోవడం లేదన్నారు. నోరుందికదా అని ఎటుపడితే అటు మాట్లాడితే కుదరదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆన్‌లైన్ కంటెంట్ నియంత్రణకు కఠిన నిబంధనలు..!



హానికార ఆన్‌లైన్ కంటెంట్‌ను నియంత్రించే దిశగా ప్రస్తుతమున్న చట్టాలను మరింత సమర్థవంతంగా మార్చే దిశగా కేంద్రం యోచిస్తోంది.

ద‘ఇండియాస్ గాట్ లాటెంట్’ కార్యక్రమంలో యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ అంశాన్ని కేంద్రం సీరియస్‌గా తీసుకుంది. ఈక్రమంలో ఐటీ రూల్స్‌లోని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను ఓటీటీలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించిన సంగతి తెలిసిందే. అలాగే ఆన్‌లైన్ కంటెంట్ నియంత్రణకు కఠిన నిబంధనలు అవసరమని భావిస్తోంది. ఆ దిశగా ప్రస్తుతమున్న చట్టాల్లో సవరించాల్సిన అంశాలు ఏమున్నాయో పరిశీలిస్తోంది. అభ్యంతరకర ఆన్‌లైన్ సమాచార నియంత్రణకు డిమాండ్లు పెరుగుతున్నాయని పేర్కొంది. ఈ మేరకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ నిశికాంత్ దూబే రాసిన లేఖకు బదులిచ్చింది. ఐజీఎల్‌లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్‌ను నియంత్రించడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..? అని ఈ కేసులో కేంద్రాన్ని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. అలాగే ఇదే విషయమై ప్యానెల్ కూడా కేంద్రానికి లేఖ రాసింది.

సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ఇటీవల ఓటీటీలు, సామాజిక మాధ్యమాలకు కొన్ని ఆదేశాలు జారీచేసింది. “ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌లపై ఫిర్యాదులు అందాయి. ఐటీ రూల్స్‌లోని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్ అవి తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించి ఏ కంటెంట్‌ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలి” అని ఆ ప్రకటనలో పేర్కొంది.

# ఇదెక్కడి వింత.. లేని శాఖకు 20 నెలలుగా మంత్రి..!




ఉనికిలో లేని ఒక శాఖకు పంజాబ్‌లో ఓ మంత్రి (%ూబఅయిుఎ వీఱఅఱర్‌వతీ%) బాధ్యతలు నిర్వహించారట. ఈవిషయాన్ని 20 నెలల తర్వాత పంజాబ్ ప్రభుత్వం గుర్తించింది. దానిని సవరించేందుకు ఇచ్చిన ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ విషయం వెల్లడైంది. దీనిపై భాజపా తీవ్ర విమర్శలు గుప్పించింది. 2022 మార్చిలో పంజాబ్‌లో భగవంత్ మాన్ నేతృత్వంలో ఆప్ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2023 మేలో కుల్దీప్‌సింగ్ ధలివాల్ కు రెండు శాఖలు కేటాయించింది. ఎన్‌ఆర్‌ఐ వ్యవహారాలు, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ డిపార్ట్‌మెంట్ బాధ్యతలు అప్పగించింది. 2024లో చివర్లో మరోసారి పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆమేరకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా దానిని సవరించింది. కుల్దీప్‌సింగ్‌కు కేటాయించిన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ ఉనికి లేకపోవడం వల్ల సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో మార్పులు చేస్తున్నట్లు అందులో పేర్కొంది.

దీనిపై భాజపా విమర్శలు గుప్పించింది. “పంజాబ్‌లో పాలనను ఆప్ ఒక జోక్‌గా మార్చింది. ఉనికిలో లేని శాఖకు 20 నెలలుగా ఆ మంత్రి బాధ్యతలు నిర్వర్తించారు. అలాంటి ఒక శాఖను తన మంత్రి నిర్వహిస్తున్నారనే విషయం సీఎంకు కూడా తెలియదంటే పరిస్థితి ఎలా ఉందో ఆలోచించుకోండి” అని మండిపడింది.

**విరిగిన సీటులోనే గంటన్నర ప్రయాణం: ఎయిర్ ఇండియాపై కేంద్రమంత్రి ఫైర్**

# మారిషస్ నేషనల్ డే వేడుకలకు గౌరవ అతిథిగా ప్రధాని మోదీ

మారిషస్ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గోనున్నారని ఆ దేశ ప్రధాని నవీన్ రామ్‌గూలమ్ వెల్లడించారు.

వచ్చే నెలలో జరిగే మారిషస్ 57వ స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ గౌరవజ అతిథిగా హాజరవుతారని మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గూలమ్ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలకు రాబోయే వేడుక సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రఖ్యాత ప్రపంచ అధినేతల్లో మోదీ ఒకరని.. బిజీ షెడ్యూల్‌లోనూ ఆయన తమ ఆహ్వానాన్ని అంగీకరించడం గౌరవంగా భావిస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. భాషల మధ్య వైరం సృష్టించొద్దు 1968 మార్చి 12న బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన మారిషస్‌కు స్వాతంత్ర్యం దక్కింది. నాటినుంచి మారిషస్ ఏటా మార్చి 12ను నేషనల్ డేగా నిర్వహించుకుంటోంది. కాగా గతేడాది భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మారిషస్ జాతీయ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ మారిషస్ ఆమెకు గౌరవ డాక్టర్ ఆఫ్ సివిల్ లాను ప్రదానం చేసింది.

# పకడ్బందీగా కులగణన సర్వే చేసిన రాష్ట్రం మరొకటి ఉండదు




మొదటిపేజీ తరువాయి

“ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయి.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదు.

గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదు” అని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు.

# టన్నెల్‌లో చిక్కుకున్న 8మందిని

## కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

నాగర్‌కర్నూల్: ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రమాద స్థలిని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. అనంతరం అధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు.“ఉదయం 8గంటలకు కార్మికులు టన్నెల్ లోపలికి వెళ్లారు. 8.30గంటలకు బోరింగ్ మిషన్ ఆన్ చేశారు. టన్నెల్‌లో ఒకవైపు నుంచి నీరు లీకై మట్టి కుంగి పెద్ద శబ్దం వచ్చింది. టీబీఎం ఆపరేటర్ ప్రమాదాన్ని ముందే పసిగట్టారు. వెంటనే అప్రమత్తమై 42 మంది కార్మికులు బయటకు తీసుకొచ్చారు. బోరింగ్ మిషన్ ముందున్న 8మంది చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. 8మంది ప్రాణాలు కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాం. ఉత్తరాఖండ్‌లో ఇలాంటి ఘటన జరిగితే టన్నెల్‌లో వారిని రెస్క్యూ చేసిన ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడాం. టన్నెల్‌లో చిక్కుపోయిన వారు ఉత్తర్‌ప్రదేశ్, ఝూర?ండ్ వాసులు. వారిలో ఒక ప్రాజెక్టు ఇంజినీరు, ఫీల్డ్ ఇంజినీరు, నలుగురు కార్మికులు, జమ్మూకశ్మీర్, పంజాబ్‌కు చెందిన ఇద్దరు బోరింగ్ మిషన్ ఆపరేటర్లు ఉన్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారికి వెంటిలేషన్ ఇబ్బంది లేదు. 14 కిలోమీటర్ల లోపల ఇరుక్కు పోవడంతో వారిని బయటకు తీసుకురావడం సవాల్‌గా మారింది. రెస్క్యూ బృందాలు ఈ రాత్రికి ఘటనా స్థలికి చేరుకుంటాయి” అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

# ఎస్‌ఎల్‌బీసీ ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ మాటలు హాస్యాస్పదం

మొదటిపేజీ తరువాయి

నాలుగు రోజులు క్రితమే మొదలయిన ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో జరిగిన ప్రమాదాన్ని దాచిపెట్టడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు వారి ఆలోచనలకు అద్దం పడుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రమాదం పొద్దున్న 8:30 గంటలకు జరిగితే మధ్యాహ్నం వరకు ప్రభుత్వంలో చలనం లేకపోవడం అత్యంత దురదృష్టకరం. ఇప్పటి వరకు ఎంతమంది కార్మికులు చిక్కుకున్నారో కూడా తెలియని స్థితిలో యంత్రాంగం ఉందని కేటీఆర్ తెలిపారు.

సీపేజ్ వచ్చింది, అందుకే కూలింది అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. సీపేజ్ వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎందుకు పాటించాలేదు? సుంకిశాల ప్రమాదంలా దాచిపెట్టే ప్రయత్నం చెయ్యకుండా.. ఇప్పటికైనా ఎంతమంది కార్మికులు లోపల ఇరుక్కున్నారు, వారిని రక్షించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేస్తున్నారో వెంటనే చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఎస్‌ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం..

## రేవంత్ చేతగాని తనానికి నిదర్శనం : హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ : కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్‌ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్ధతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు.

మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్‌ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# అపర్ణ అసోసియేషన్ అరాచకం

# పట్టపగలు దౌర్జన్యం

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని అపర్ణ కానోపి అనబడే గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ మేనేజ్ మెంట్ కమిటీ సభ్యుడిగా చెప్పుకున్న రేగట్టి పవన్ రెడ్డి అనే వ్యక్తి తన వెంట ఓ ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులను తీసుకుని వచ్చి పక్కనే నిర్మాణమవుతున్న కాసా త్రయంబక్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్ మెంట్ కు చెందిన డ్రెయినేజీ ప్రవాహాన్ని ఆపుతూ, పైపును బలవంతంగా మూసివేసినాడు.ఇది గమనించిన సెక్యూరిటీ గార్డ్, మీరెవరు ఏం చేస్తున్నారు అని విషయం అడిగి వారించే ప్రయత్నం చేస్తే పవన్ రెడ్డి, అతని అనుచరులతో కలిసి కాసా త్రయంబక్ సెక్యూరిటీ గార్డ్ పైకి అరుచుకుంటూ కొట్టడానికి వచ్చాడు.విషయం తెలుసుకున్న త్రయంబక్ సైట్ సూపర్వైజర్ శ్రీ దిలీప్ వెళ్లి పవన్ రెడ్డి ని ఇదేమిటని ప్రశ్నిస్తే, దుర్భాషలాడుతూ చంపేస్తా అని తిడుతూ, నేను కాబోయే కౌన్సిలర్ ను నన్ను ప్రశ్నిస్తావా అంటూ పవన్ రెడ్డి, దిలీప్ ను బెదిరించాడు.ఈ విషయం తెలుసుకున్న త్రయంబక్ కంపనీ ప్రతినిధి శ్రీ శివప్రసాద్ సైట్ సూపర్వైజర్ శ్రీ దిలీప్ తో కలిసి గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమీషనర్ శ్రీ ఎ.స్వామి గారికి అపర్ణ కానోపి కిరాయి గుండాల నిర్వాకం పై ముఖతా ఫిర్యాదు చేసి, డ్రైనేజీ ఎందుకు మూసి వేయించారని శివప్రసాద్ అడిగారు.దానికి మున్సిపల్ కమీషనర్ ఆశ్చర్యం వ్యక్తం చేసారు. మీ డ్రైనేజీ మూసివేసింది మా సిబ్బంది కాదు అని కాసా త్రయంబక్ ప్రతినిధితో



గుండ్లపోచంపల్లి,అపర్ణ కానోపి గేటు ముందు, రోడ్డుపై ఉన్న డ్రైనేజీ కి అపర్ణ కానోపి సిబ్బంది సమక్షంలో 2023 సం. డిసెంబర్ నెలలో డ్రైనేజీ కనెక్షన్ ఇస్తున్న మున్సిపల్ అధికారులు.



2023 సం. డిసెంబర్ నెలలో మున్సిపల్ అధికారులు స్వయంగా డ్రైనేజీ కనెక్షన్ కొరకు తవ్విన నేల ఫోటో.

అన్నారు.ఇది పూర్తిగా పవన్ రెడ్డి అనబడే వ్యక్తి చేసిన దౌర్జన్యం అని నిర్ధారణ జరిగింది.కాసా త్రయంబక్ అన్ని పర్మిషన్లతో కట్టబడుతున్న అపార్ట్ మెంట్స్. హెచ్.ఎం.డి. ఎ అనుమతులు, రెరా అనుమతులతో కట్టబడుతున్న వెంచర్. అంతేకాక లోకల్ బాడీ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కు బెటర్ మెంట్ చార్జెస్, చట్టబద్ధ ఫీజులు చెల్లించి నిర్మాణం జరుపబడుతున్న వెంచర్ కాసా త్రయంబక్ అని దిలీప్ కరపత్రం తో అన్నారు.ఈజ్ మెంట్ ఆక్ట్ ప్రకారం ఒకరు ఇంకొకరి హక్కులను అడ్డుకునే అధికారం లేదు.ఒకరి సహజ హక్కులను, ప్రాకృతిక హక్కులను ఇంకొకరు ఆపలేరు. గాలి నీరు వెలుతురు పొందే సహజ హక్కుపై ఇంకొరికి ఎలాంటి ఆక్షేపణ ఉండదని ఈజ్ మెంట్ ఆక్ట్ చెబుతున్నది.ఇది రాజ్యాంగ హక్కు, ఈ హక్కులను అడ్డుకోవడం, అభ్యంతరం తెలుపడం చట్టరీత్యా నేరం అని శివప్రసాద్ అన్నారు.అపర్ణ కానోపి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఏరియా కాదు. రాజ్యాంగం కాని,చట్టం కాని అపర్ణకు ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వలేదు,ఇవ్వదు. గత 2023 సం.డిసెంబర్ నెలలో అపర్ణ కానోపికి చెందిన మనుషుల సమక్షంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ సిబ్బంది స్వయంగా డ్రైనేజీ కనెక్షన్ ఇచ్చారు. ఇప్పుడు అట్టి కనెక్షన్ మూసివేసే అధికారం ఈ పవన్ రెడ్డికి లేదు.ఓకాసా త్రయంబక్ కు ఉన్న చట్టబద్ధ హక్కులు అడ్డుకొని దౌర్జన్యం చేసిన పవన్ రెడ్డి అతని అనుచరులపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్ కమీషనర్ గారిని త్రయంబక్ ప్రతినిధులు కోరారు.ఈ విషయం తెలుసుకోకుండా, కాసా త్రయంబక్ ప్రతినిధుల స్టేట్ మెట్ తీసుకోకుండా,నిజం నిర్ధారించుకోకుండా ఆంధ్రప్రభ లో "కంపు కంపు" అనే వార్త ప్రచురించారని, ఇది పాత్రికేయ విలువలకు భంగం కలిగించే విషయమని శ్రీ శివప్రసాద్ విమర్శించారు.ఏ స్థాయి లేని ఇటువంటి విలేఖరుల వల్ల పత్రికా యాజమాన్యాలు ఇబ్బందులకు గురవుతాయని, కావున ఈ బ్లాక్ మెయిల్ విలేఖరుల పట్ల పత్రికా యాజమాన్యాలు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఒకవేళ డ్రైనేజీ ఓవర్ ఫ్లో అయినప్పుడు తగిన విస్తరణ చేయాల్సిందిగా మున్సిపల్ సిబ్బందిని,అధికారులను కోరాలని అన్నారు.

అంతేగానీ రౌడీ ఇజం ప్రదర్శిస్తూ, ఇటువంటి సంఘ వ్యతిరేక పనులకు పాల్పడి సమాజంలో అశాంతిని రేపే పవన్ రెడ్డి లాంటి వ్యక్తులను పోలీసులు, ఇతర అధికారులు నియంత్రణ చేసి,తగిన చర్యలు తీసుకోవాలని శివప్రసాద్ అన్నారు.

రోడ్డు ఎవరు వేసినా దానిపై ప్రజలందరికీ హక్కు ఉంటుంది. మా వెంచర్లలో మేము వేసే రోడ్లు,మేము నిర్మించి ఇచ్చే పార్కులపై ప్రజలందరికీ హక్కు ఉంటుంది అని శివప్రసాద్ అన్నారు.పబ్లిక్ రోడ్డులో ఉన్న మ్యాన్ హోల్ పై అపర్ణ కానోపికి హక్కు ఉండదు అని అన్నారు.రోడ్డుపై ప్రవహించే వరద నీరు,బురద నీరు,డ్రైనేజీ నీరు సక్రమ ప్రవహించేలా చర్యలు తీసుకోవడం మున్సిపల్ అధికారుల పని అని అన్నారు.

కాసా త్రయంబక్ డ్రైనేజీ నీరు ఎక్కడికి పోవాలో,ఎలా పోవాలో అధికారులు చూసుకుంటారని శివప్రసాద్ అన్నారు.

కాసా త్రయంబక్ డ్రైనేజీ నీరు గేటు దాటి రాకూడదంటే, అపర్ణ కానోపి డ్రైనేజీ నీరు కూడా వారి కమ్యూనిటీ దాటి ప్రవహించకూడదు.ఇకపై అపర్ణ కానోపి అసోసియేషన్ కు చెందిన ఎవ్వరైనా చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే, ప్రజలతో పాటు మేము కూడా అపర్ణ కానోపి కమ్యూనిటీ డ్రైనేజీ వ్యర్థాలు గాని,డ్రైనేజీ నీరు గాని అపర్ణ గేటు దాటి బయటకు రాకుండా అడ్డుకుంటామని శివప్రసాద్ అన్నారు.గుండ్ల పోచంపల్లికి చెందిన ప్రభాకర్, వెంకట్, మహేష్,కిరణ్ మరి కొందరు గ్రామస్తులు కూడా అపర్ణ అసోసియేషన్ దౌర్జన్యాన్ని ఖండించారు.మున్సిపల్ అధికారులు ఈ పవన్ రెడ్డిని,అతని అనుచరులను కట్టడి చేయాలని కోరుతున్నారు.డ్రైనేజీ ప్రవాహానికి సరిపోయే రీతిగాడ్రైనేజీ పైపుల వైశాల్యం పెంచవలసిందిగా కాసా త్రయంబక్ ప్రతినిధులు అధికారులను కోరారు.ఈ పవన్ రెడ్డి లాంటి వారి వల్ల శాంతి భద్రతలు తలెత్తుతాయని, ఆ ప్రమాదం రాకుండా పోలీసులు,సంబంధిత అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.

## పాలన స్పెషల్ ఆఫీసర్ కు వదిలేసిన

# కోరుట్ల మున్సిపాలిటీ అధికారులు

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

- కమీషన్ ఎర్నర్లు గా మారిన సిబ్బంది
- నిద్రలో మున్సిపల్ వ్యవస్థ..అవస్థలో పట్టణ ప్రజలు

కోరుట్ల పట్టణం లో పరిశుభ్రత విషయం లో దారుణ స్థితికి చేరింది.సాధారణ చెత్త,గృహ వ్యర్థాలు కాకుండా, చికెన్ సెంటర్స్ నుండి, అన్ని రకాల మాంసం విక్రయం దుకాణాల నుండి వెలువడుతున్న వ్యర్థాలతో పట్టణం దుర్గాంధంతో పాటు, అనారోగ్యం ప్రభలుతున్నదని కాంగ్రెస్ నాయకుడు శ్రీ గుర్రాల ప్రవీణ్ కరపత్రంతో అన్నారు.

ఈ అశ్రద్ధ సంవత్సరాలనుండి జరుగుతున్నదని అన్నారు. ఈ మాంస వ్యర్థాలను, ఇతర దుర్గంధ వ్యర్థాలను మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంగా రవాణా చేయడం గమనించాల్సిన విషయమని అన్నారు.



గుర్రాల ప్రవీణ్
కాంగ్రెస్ నాయకులు

ఎందుకంటే సరియైన జాగ్రత్తలు పాటించకుండా మున్సిపల్ సిబ్బంది ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారని గుర్రాల ప్రవీణ్ అన్నారు.దీని పై త్వరితగతిన అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా దేవాలయాల పరిసర ప్రాంతాలలో చికెన్ సెంటర్లు వెలసి విక్రయం చేసేవారు, వ్యర్థాలను యదేచ్ఛగా ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా భయం లేకుండా ఇష్టం వచ్చిన రీతిగా పడవేయడం జరుగుతున్నదని, దీనిపై అధికారులు దృష్టి సారించి సంబంధిత మాంసం విక్రయదారులపై కఠినంగా వ్యవహరించి ప్రజల ఆరోగ్యం కాపాడాలని అన్నారు.ప్రజల ఇబ్బందులు గమనించి కరపత్రం ప్రతినిధి మున్సిపల్ కమీషనర్ గారికి నిన్న శనివారం ఫిర్యాదు చేయడం జరిగింది.జిల్లా కలెక్టర్ గారికి ఈ ఫిర్యాదు కాపీ ఒకటి పంపించడం జరిగింది."ఆరోగ్యమే మహా భాగ్యం" అనే సామెతను సాకారం చేయడానికి మున్సిపల్ సిబ్బంది తగిన ఏర్పాట్లు,చర్యలు తీసుకోవాలని కోరుట్ల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# విద్యార్థుల అవసరాలు తీర్చాలి

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

**- ప్రభుత్వ పాఠశాలల దయనీయ పరిస్థితి**



కోరుట్ల పట్టణం లోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి చూస్తే చాలా దయనీయంగా ఉంది. తరగతి గదులు, కనీస వసతులు లేక మరియు సరియగు ఉపాధ్యాయులు లేక విద్యార్థుల పరిస్థితి అగమ్య గొచరంగా ఉంది. వీటిపై ఎలాంటి దృష్టి పెట్టకుండా ప్రభుత్వం ఎదో మొక్కుబడిగా నడిపిస్తు భావి భారత పౌరులతో ఆటలు ఆడుకుంటున్నారు అని వరల్డ్ హ్యూమన్ రైట్స్, రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని సేనాపతి రాజు పత్రిక ముఖంగా ఖండించారు. దీనిపై అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.విద్యార్థుల అవసరాలను తీర్చి వారి అభివృద్ధికి పాటు పడాలని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు ఆకాంక్షిస్తున్నారు.

# మాదిగ హక్కుల దండోరా పోస్టర్ ఆవిష్కరణ.

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట. ఫిబ్రవరి 22**

ఈనెల 27, 28న నాగార్జునసాగర్ లో నిర్వహించే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎమ్ హెచ్ డి జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల కుమార్ మాదిగ, హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు పాత మార్కెట్ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటా సాధించడానికి దశాబ్దాల సమస్య అయినా వర్గీకరణ అంశాన్ని పరిష్కరించుకోవడానికి మాదిగ జాతిని సంఘటితం చేసి పోరాటాలు చేయడమే సరైన మార్గమని భావించి 30 ఏళ్ల క్రితమే మాదిగ జాతి అస్తిత్వం హక్కుల కోసం దండోరా ఉద్యమాలు చురకైన నాయకత్వం పోషించడం జరిగింది. తద అనంతరం అంశాలపరమైన భేదాభిప్రాయాల కారణంగా నూతన జెండా అజెండాలతో నిర్మాణాత్మక లక్ష్యాలతో 2021



సంవత్సరంలో ఫిబ్రవరి 27న మాదిగ హక్కుల దండోరా సంఘాన్ని స్థాపించుకున్నాం. మాదిగ హక్కుల దండోరా సంఘం ఆవిర్భావం నుండి మాదిగ జాతి పక్షాన నిరంతరం పోరాడుతూ జాతికి రావాల్సిన హక్కుల కోసం పాలకులను ప్రశ్నిస్తూనే ఉద్యమిస్తూ ఉన్నాం అని అన్నారు. వెనుకబాటుతనం జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 11% రిజర్వేషన్ కల్పించాలి, హైదరాబాదులో మాదిగ అమరవీరుల స్మారక భవనానికి స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలి, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కేటాయించిన అసైన్డ్ భూదాన్ భూములకు శాశ్వత పట్టాలు మంజూరు చేయాలి, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి దళితుల్లో ఎక్కువ శాతం జనాభా ఉన్న మాదిగలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి అని పలు డిమాండ్లు లేవనెత్తారు. వీరికి జమ్మికుంట మినీ లెదర్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తి కారుల సంక్షేమ సంఘం వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, అంజి స్వామి దాసు, మోతే స్వామి, ఇమ్మడి రాజు, కొమురయ్య, శ్రీనివాస్ లింగయ్య పి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో కిలేడీల అదుపు




**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి శనివారం, ఫిబ్రవరి 22**

**- ఆడ దొంగలను పట్టించిన కాలనీ వాసులు**

**కోరుట్ల పట్టణం లో ఈ రోజు చందాల కోసం ఆదర్శనగర్ లో తిరుగుతుంటే పోలీసులకు ఇన్ఫామ్ చేసి పట్టించడం జరిగింది.వారం రోజుల క్రితం ఇలాగే చందాలు వసూలు చేసి వీళ్ళు ఒక ఒంటరి మహిళ దగ్గర ఐదు తులాల బంగారం ఎత్తుకెళ్లిన ఆడ దొంగలని.కావున కాలనీ వాసులు,ప్రజలు అప్రమత్తం గా ఉండాలని కోరుట్ల పోలీసులు సూచించారు.**

# జర్నలిస్టుల నిరసన ను విజయవంతం చేయండి



**కరపత్రం- హుజురాబాద్:**
జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 24న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్( టిడబ్ల్యూజెఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిందన్నారు. దాంట్లో భాగంగా ఈ నెల 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలన్నారు. దాడుల నివారణ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలన్నారు. మహిళ జర్నలిస్టులకు రాత్రి పూట ప్రత్యేక రవాణా సదుపాయాం కల్పించాలన్నారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన నివేషణ స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించి అందులో నిర్మాణాల కోసం అనుమతులు ఇవ్వాలన్నారు. హుజురాబాద్ లో ఇచ్చిన స్థలాలపై వేసిన కోర్టు కేసును ఉపసంహరింపజేసి ఇళ్ల నిర్మాణానికి అనుమతి పత్రాలు అందించాలన్నారు. పలు సమస్యలపై చేపట్టే నిరసన కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో పర్యటించిన డైరెక్టర్ పి అండ్ పి



**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 22.**
సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు శనివారం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు.నూతనంగా డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ గా పదవి భాద్యతలను స్వీకరించి మొదటి సారిగా జి.యం. కార్యాలయానికి విచ్చేసిన వారిని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు ఇతర అధికారులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సంబధిత అధికారులతో అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ సంబంధించిన సాల్వేజింగ్ పనులు తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య,ఎస్వోటు జియం బండి సత్యనారాయణ,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,అధికారులు రాజేంద్ర కుమార్, టి.రఘురాం,పి.డి.సుధాకర్,షబిరుద్దీన్,రాజేశం, మతీన్ హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్ వైస్ చాన్సలర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మంథని జేఎన్టీయూ ప్రిన్సిపాల్



**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 22.**
జేఎన్టీయూహెచ్ వైస్ చాన్సలర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన టి. కిషన్ కుమార్ రెడ్డి ని శుక్రవారం హైదరాబాదులోని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా మంథని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ రెడ్డి కలిసారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

## నేడే గురుకుల ప్రవేశానికి అర్హత పరీక్ష.. విద్యార్థులు సకాలంలో సెంటర్ కు చేరుకోండి.. విజయాన్ని సాధించండి..

- యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయనందన్ రెడ్డి..



**కరపత్రం ప్రతినిధి, వీణవంక, ఫిబ్రవరి 22.**
వీణవంక మండల కేంద్రంలోని విద్యార్థులకు తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ గురుకుల లో అడ్మిషన్ కోసం కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ టీజీ- సెట్ 2025-26 ఫిబ్రవరి 23 తేదీన ఆదివారం ఉ"11:00 గం"నుండి 1:00 గం" వరకు 5, 6,7,8,9తరగతిలో అడ్మిషన్ కోసం ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది.కావున విద్యార్థుల ప్రవేశ పరీక్ష ప్రారంభమయ్యే గంట ముందు ఎగ్జామ్ సెంటర్ కి వెళ్ళాలి.హాల్ టికెట్స్ లో ఉన్న ఇన్స్ట్రక్షన్స్ ని పాటిస్తూ పరీక్షలు మీకున్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని, ఈ ప్రవేశ పరీక్షలో మంచి మార్కులతో విజయం సాధించాలని కోరుకుంటున్నాను.విద్యార్థులకు నాణ్యమైన ఉచిత హాస్టల్ వసతి,మంచి ప్రమాణాలతో ఉన్నత విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుందన్నారు.

# నరేందర్ రెడ్డి గెలుపుతోనే పట్టభద్రులకు మేలు..

- పట్టభద్రులు విజ్ఞతను ప్రదర్శించాలి..
- మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికే వేయాలి.
- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**కరపత్రం శంకరపట్నం ఫిబ్రవరి 22**
పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపుతోనే పట్టభద్రులకు మేలు జరుగుతుందని, మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో పార్టీ మండల అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల విస్తృతస్థాయి సమావేశానికి ఎమ్మెల్యే సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ,భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి గెలిపించు కోవాల్సిన చారిత్రక అవసరం పట్టభద్రులపై





ఉందన్నారు. పోటీలో ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో సేవ చేసే గుణం, పనులు చేసి పెట్టే సత్తా ఎవరికి ఉందో పట్టభద్రులు బేరీజు వేసుకోవాలని, ఓటు వేసే విషయంలో విజ్ఞతను ప్రదర్శించాలని ఆయన పట్టభద్రులను కోరారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన నరేందర్ రెడ్డి అధ్యాపక వృత్తి చేపట్టి విద్యాసంస్థల అధిపతి వరకు ఎదిగారని, ఎంతో పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా ఫీజుల్లోనూ రాయితీ కల్పిస్తున్నారని, అంతేకాకుండా తన విద్యాసంస్థల్లో 5వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించారని చెప్పారు.వృత్తిపట్ల నరేందర్ రెడ్డికి ఎంత అంకితభావం ఉందో పట్టభద్రుల సమస్యల పరిష్కరించే విషయంలోనూ అంతే నిబద్ధతను ప్రదర్శిస్తారన్నారు. కులం,మతం ముసుగులోపడి మోసపోవద్దని ఆయన పట్టభద్రులకు హితవు పలికారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై ప్రత్యర్థి అభ్యర్థులు పనిగట్టుకొని దుష్ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు,రైతు రుణమాఫీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. స్థానికుడు, మనకు అందుబాటులో ఉండే నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే సత్యనారాయణ కోరారు.ఈ సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమార్, పసుల వెంకట్, ఎలగందుల ప్రసాద్, చిట్టి ఆనంద రెడ్డి, కడగండ్ల తిరుపతి, అంతగిరి బాల పోచయ్యతోపాటు పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్,బూత్ ఇంచార్జ్జీలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం పిలుపు

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఫిబ్రవరి 22**
తెలంగాణ ఉద్యమకారుల హామీల అమలు నిర్ణయం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తీసుకోవాలి - ఉద్యమకారుల ఫోరం ఇల్లందకుంట మండల శాఖ.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద పోస్ట్ కార్డు ఉద్యమ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ముఖ్యమంత్రి కి ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని 100 పోస్ట్ కార్డులు పంపడం జరిగింది.ఈ సందర్భంగా టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, మండల అధ్యక్షులు రావుల రాజబాబు, నాయకులు ఆరే రమేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఉద్యమాలకు స్థానం కల్పించి గౌరవించిందని, ఉద్యమకారులకు



250 చదరపు గజాల ఇంటి స్థలం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే అమలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యకారులు చేసిన పోరాటాలు, త్యాగాల వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందని అన్నారు. అలాంటి ఉద్యమ కారులను గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, ఈ కా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందని, ఉద్యమకారులకు ప్రభుత్వంపై నమ్మకం ఉందని వెంటనే హామీలను అమలు చేయాలని కోరారు. ఒక కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి, 25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం, గుర్తింపు కార్డులు, ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిన ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చవలసిన అవసరం ఉన్నదని పోస్టుకార్డు ఉద్యమం ద్వారా గుర్తు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, మండల అధ్యక్షులు రావుల రాజబాబు, నాయకులు ఆరే రమేష్ రెడ్డి, టఫ్ నాయకులు పెద్ది కుమార్, వీరారెడ్డి, రాజిరు, సమ్మయ్య, రాజేందర్, రాజయ్య,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, భిక్షపతి, శివ, దిలీప్, సుమన్, అజయ్, శ్రీకాంత్, రాజు, గణేష్, టఫ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మనో వ్యాధికి మందు లేదు - నిజమా?

" కరుణాకర్ మల్లిగారి,కరపత్రం మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి "

మనసు చాలా చంచలమైనది. అది ఎప్పుడూ ఒకేలా ఉండదు. కొన్ని సందర్భాల్లో ఆనందంగా ఉంటుంది, మరికొన్ని సందర్భాల్లో బాధలో మునిగిపోతుంది. మనస్సు మారే విధానాన్ని ఎవరూ ఖచ్చితంగా చెప్పలేరు. అందుకే పెద్దలు "మనో వ్యాధికి మందు లేదు" అని అంటారు. కానీ దీని అర్థం మనసును బాగుచేయలేమనే కాదు. నిజానికి, మనస్సును మనమే మారుస్తామని అర్థం.మనస్సును మారుస్తున్నది ఎవరు? మన జీవితం అనేక అనుభవాలతో నిండిపోతుంటుంది. కొన్ని అనుభవాలు మమ్మల్ని మోటివేట్ చేస్తాయి, మరికొన్ని నిరాశ కలిగిస్తాయి. కానీ మనిషి నిజమైన శక్తి అతని ఆలోచనలే. మన ఆలోచనలు మన జీవితాన్ని నిర్దేశిస్తాయి. చెడ్డ ఆలోచనల్ని దాచిపెట్టడం వల్ల అవి మనల్ని లోపల నుంచి తినేస్తాయి. అలాంటివి ఎవరికీ చెప్పకూడదు, అమలు చేయకూడదు.మంచి ఆలోచనల పయనం మంచి ఆలోచనలు వచ్చినప్పుడు వాటిని పదిమందితో పంచుకోవడం ఎంతో మంచిది. కేవలం చెప్పడం మాత్రమే కాదు, వాటిని మన జీవితంలో అమలు చేయడం చాలా ముఖ్యమైనది. మంచి ఆలోచనలు, మంచి అలవాట్లు మన మనస్సును స్వచ్ఛంగా, ప్రశాంతంగా ఉంచుతాయి. ఇది సాధించాలంటే మనలో చిత్తశుద్ధి ఉండాలి. ఈ చిత్తశుద్ధి మన జీవితాన్ని సానుకూల మార్గంలో నడిపిస్తుంది.మనస్సు మలుపు తిరగడం మన చేతిలోనే ఉంది మనో వ్యాధికి మందు లేదని అనేది ఒక భావన మాత్రమే. నిజానికి, మన మనస్సును ఆరోగ్యంగా, ఆనందంగా ఉంచుకోవడం పూర్తిగా మన చేతిలోనే ఉంటుంది. మంచి ఆలోచనలను పెంచుకుంటూ, చెడు ఆలోచనలను తుడిచిపెట్టేస్తూ ముందుకు సాగితే, మన జీవితంలో ప్రశాంతత పెరుగుతుంది. అందుకే, మనస్సును మంచి మార్గంలో నడిపించుకోవడం మన బాధ్యత.
మనసు ఆరోగ్యంగా ఉంటేనే జీవితం ఆనందంగా ఉంటుంది!

# సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

-ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 22**
సబ్బండ వర్గల సంక్షేమే కాంగ్రెస్ లక్ష్యం మాని రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబు అన్నారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన ప్రచారం కార్యక్రమాల్లో భాగంగా శనివారం మండలంలోని సెంటినరీకాలనీ ఐఎన్టీయుసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యార శ్రీలు ఉపాధ్యాయుల సమస్యల పై పూర్తి పరిజ్ఞానంతో ఉన్న ఆల్ఫోర్స్ కళాశాలల కరస్పాండెంట్ అధికార లు, కార్మికులు బారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. గత టీఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో డిఎస్సీ, గ్రూప్-1 పోస్టులు ఉసేత్తలేదని పేర్కొన్నారు.



కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన సంవత్సరంలోనే న్యాయపరమైన చిక్కులను పూర్తి చేస్తు 56వెల ఉద్యోగల ఖాళీల భర్తీకి చేశావ ఉన్నారు. ముఖ్యంగా సింగరేణిలో చాల సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కరికల్ ఉద్యోగ అవకాశాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన రూ.7 లక్షల కోట్లు అప్పులు అదనంగా వాటికిసంబందించిన సంవత్సరానికి వడ్డీ రూ.67వెల కొట్లు చెల్లింపు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం ఒక పక్క చేసిన అప్పులను చెల్లింపులు చేపడుతున్నాం అన్నారు.